**XVI TALENT SHOW**
**(08-11-1995)**

*Venue:*
*VHS, Nizamabad*





Chief Guest : **Sri J.V. RAMANA MURTHY,** *(Famous Cine & T.V. actor.)*

Presided by : **Sri G.S.N. MURTHY,** *(Retired Deputy Director, Cultural Affairs, Govt. of A.P.)*

Guest of Honour : **Sri DEVADAS KANAKALA,** *(Famous Cine & T.V. Director)*



*Chief Guest: Sri J.V. Ramana Murthy, (Famous Cine & T.V. actor.) Presided by: Sri G.S.N. Murthy, (Retired Deputy Director, Cultural Affairs, Govt. of A.P.) & Guest of Honour: Sri Devadas Kanakala, (Famous Cine & T.V. Director)*






*School report by Principal Smt. T. Vasantha.*



*Dr. R. Vivekanand felicitating Sri J.V. Ramana Murthy*




*Smt. A. Tara Choudary rendering vote of thanks.*

# ఆశయ సాధనలో.....

## సఫలీకృతమైన అమృతలత:

చాలి

ఆశయ సాధనలో నిరంతరం కృషిచేసి సఫలం చెందిన వారిలో శ్రీమతి అమృత లత ఒకరు. విద్యారంగంలో నిజామాబాద్ జిల్లాకే ఖ్యాతి తెచ్చిన ఈమె పత్రికా



రంగంలోనూ తన వంతు కృషి చేస్తున్నారు. స్నేహితుల సహకారంతో ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించి, దాని ఆధ్వర్యంలో నిజామాబాద్, ఆర్మూర్‌లలో ఈమె స్థాపించిన విద్యా సంస్థలు ఎంతో ప్రసిద్ధి చెందాయి.

ఈవిద్యాలయాలు భావి భారత పౌరులను తీర్చి దిద్దుతున్నాయి. విద్యా దానం మహాదానం అనే దృక్పథంతో నడుస్తున్న ఈ విద్యాసంస్థలలో ఒకటైన నిజామాబాద్ విజయ్‌పబ్లిక్ స్కూల్ నుండి ఒక విద్యార్థి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించి జిల్లాకు పేరు తెచ్చాడు. తన విజ్ఞానమే పెట్టుబడిగా అమృతలత కృషిచేశారు. ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీకి చెందిన 20మంది మహిళలు ఆర్మూర్‌లో మొట్టమొదట 1980లో విజయ్ పబ్లిక్ స్కూల్ ప్రారంభించారు. ఎల్.కే.జీ నుండి మూడవ తరగతి వరకూ ప్రారంభించిన ఈ స్కూలును కాలక్రమేణా 10వ తరగతి వరకు పొడగించడం జరిగింది. 1981 లో పబ్లిక్ స్కూల్ రెండవ శాఖను నిజామాబాద్‌లో ప్రారంభించారు.

శ్రీమతి అమృతలత రచయిత్రిగా ఒక నవల, 25 కథలు రాశారు. ఆమె రచించిన 'సృష్టిలో తీయనిది' ఆంధ్రజ్యోతిలో ధారావాహికంగా ప్రచురితమైంది. ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న స్నేహితుల నుండి విరాళాలు వసూలు చేసి, ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఏర్పాటు చేసినట్లు సొసైటీ సెక్రటరీ అమృతలత తెలిపారు. పత్రికా రంగం పైనే ఎక్కువ మక్కువ ఉన్నప్పటికీ పరిస్థితుల ప్రభావం తనను మొదట విద్యారంగ సంస్థలు స్థాపించడానికి దోహద పడ్డాయని ఆమె తెలిపారు. మొదట్లో ప్రభుత్వ టీచర్‌గా పనిచేసిన తనకు ప్రభుత్వ పాఠశాలలో వసతుల కొరత మూలంగా విద్యార్థుల విద్యా వికాసం దెబ్బతినడం బాధగా ఉండేదని చెప్పారు. పరిమితికి మించిన విద్యార్థుల సంఖ్య మూలంగా, విద్యార్థులకు తరగతి గదిలో బ్లాక్ బోర్డుసైతం కనిపించేది కాదని చెప్పారు. దానితో విద్యార్థుల చైతన్య స్ఫూర్తి కోసం ప్రయివేట్ పాఠశాల స్థాపించాలనే ఆలోచన కలిగినట్లు ఆమె తెలిపారు. అమృతలత సారధ్యంలో నడుస్తున్న విద్యా సంస్థలలో 300 మంది ఉపాధి పొందుతున్నారు.

ఈ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విద్యా సంస్థలు ఇంగ్లీష్ మీడియంలో ప్రారంభించడం గమనార్హం. భవిష్యత్ వర్తమాన పరిస్థితుల దృష్ట్యా, నేటి విద్యార్థులకు ఇంగ్లీష్ పరిజ్ఞానం అవసరమని శ్రీమతి అమృతలత అభిప్రాయం. సామాజిక స్పృహ కలిగిన రచనలు ఏవైనా ప్రోత్సహించదగినవే అని ఆమె అభిప్రాయ పడ్డారు.

**వార్త**
**తేదీ 11-5-1996.**

**1/96**

## *About the promoter....*



పసివాళ్ళకు పాఠశాలలు, యువతరానికి కళాశాలలు స్థాపించి, వారి భావి జీవితనావకు చుక్కానిగా నిలిచిన 'కెప్టెన్' మా అమృతలత మేడమ్.

**-సి. కామేశ్వరి**

(1975 కామారెడ్డి గర్ల్స్ హైస్కూల్ పూర్వ విద్యార్థిని)